ఆంధ్రజ్యోతి ప్రవాస

# డల్లాస్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**డల్లాస్:** మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్(ఎంజీఎంఎన్‌టీ) ఆధ్వర్యంలో అమెరికాలోని భారతీయులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అమెరికాలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం కలిగిన డల్లాస్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలో 150 మందికి పైగా భారతీయులు హాజరయ్యారు. జెండా వందనం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎంజీఎంన్‌టీ చైర్మన్ ప్రసాద్ తోటకూర ప్రసంగించారు. బ్రిటీష్ వాళ్లతో పోరాడి దేశానికి స్వాతంత్యం తీసుకొచ్చిన తరువాత..రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేడ్కర్ ఆధ్వర్యంలో నెహ్రూ, బాబూ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తదితర గొప్ప నాయకులు మూడేళ్లపాటు శ్రమించి భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించారని ప్రసాద్ తోటకూర గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని కేవలం ఒక చట్టం కింద ఆలోచించి నిర్మించలేదని..సామాజిక పరివర్తనకు గ్రంథంలా రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమానమైన న్యాయం చేకూరాలన్నదే రాజ్యంగం యొక్క సారాంశమన్నారు. 1950 నుంచి భారతీయులమంతా ఎంతో సాధించామని, అభివృద్ధి చెందామని..ఇదే స్ఫూర్తితో ఇంకా ఎంతో సాధించాలని అన్నారు. ఎన్నారైలుగా ఇండియా, అమెరికా దేశాల అభివృద్ధికి పోరాడాల్సిన అవసరం తమపై ఉందని ప్రసాద్ తోటకూర చెప్పారు. ఫొటోల కోసం క్లిక్ చేయండి